
దయచేసి
సార్కోసిస్ట్ల నుండి
నన్ను రక్షించండి

# గేదెలలో సార్కోసిస్టోసిస్ వ్యాధిని ఎలా నివారించాలి?

- గేదె మాంసం మరియు మాంస ఉత్పత్తులను పూర్తిగా ఉడికించిన తర్వాతనే కుక్కలు, పిల్లులకు ఆహారంగా ఇవ్వాలి.
- గేదె మాంసాన్ని $-20^{0}C$ వద్ద శీతలీకరించడం వలన మరియు $\geq 70^{0}C$ వద్ద కనీసం 15 ని॥లు ఉడికించడం వలన సార్కోసిస్టులు చంపబడతాయి.




గేదెల మేత మరియు త్రాగు నీటిని కుక్కల, పిల్లుల మలముతో కలుషితము చేయరాదు.

# గేదెలలో సార్కోసిస్టోసిస్ వ్యాధి

ప్రపంచంలోని సగం గేదెల జనాభా (సుమారు **105** మిలియన్లు) మన దేశంలో ఉన్నవి. **2013–14** సం॥లో మన దేశం **1.45** మిలియన్ టన్నుల గేదె మాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేసి **26,458** కోట్ల రూపాయలు ఆర్జించింది. గేదెల మాంసంలోని సార్కోసిస్ట్‌ల వల్ల మాంసం నాణ్యత తగ్గి ఎగుమతి మార్కెట్‌లో మాంస విలువ తగ్గుతుంది. ఈ వ్యాధి ఒక ప్రోటోజువా ద్వారా వస్తుంది. ఇది తన జీవన చక్రాన్ని కుక్కలు, పిల్లులు మొ॥గు నిర్దిష్ట హోస్ట్‌ల ద్వారా మరియు గేదెలు, పశువులు మొ॥లగు ఇంటర్మీడియట్ హోస్ట్ ద్వారా పూర్తి చేసుకుంటుంది. గేదెలలోని ముఖ్యమైన సార్కోసిస్ట్‌లు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| సార్కోసిస్ట్ జాతులు | ఇంటర్మీడియట్ హోస్ట్ (మాంసంలో సార్కోసిస్ట్‌లు) | నిర్దిష్ట హోస్ట్ (మలములో స్పోరోసిస్ట్‌లు) |
|---|---|---|
| ఎస్. లెవిని | గేదెలు | కుక్కలు |
| ఎస్. ఫ్యూసిఫార్మిస్ | గేదెలు | పిల్లులు |

**కుక్కలు, పిల్లులు :** పచ్చి మరియు సరిగ్గా ఉడికించని గేదె మాంసం తినడం వల్ల సార్కోసిస్ట్‌లలో ఉన్న బ్రాడీజాయిట్స్ ప్రేగులలో విడుదల అయి అవి ప్రేగుయొక్క శ్లేష్మపొరను నష్టపరుస్తాయి. దానివల్ల కుక్కలు, పిల్లులలో అతిసారం, వికారం, వాంతులు, జ్వరం మొదలగునవి వస్తాయి.

**గేదెలు :** కుక్కలు మరియు పిల్లుల మలముతో కలుషితమైన మేతని గేదెలు తిన్నప్పుడు స్పోరోసిస్ట్‌లలోని స్పోరోజాయిట్స్ ప్రేగులలో విడుదల అవుతాయి. అవి ప్రేగులోని శ్లేష్మపొర ద్వారా శరీరంలోని అన్ని స్వచ్ఛంద కండరాల వద్దకు చేరి దోసగింజ ఆకారంలోని సార్కోసిస్ట్‌లుగా మారతాయి.

**జూనోసిస్ :** సరిగ్గా ఉడికించని పశువుల మాంసాన్ని మనుషులు భుజించినప్పుడు మాంసం లోని ఎస్.హోమినిస్ మనుషులలో వాంతులు, విరేచనాలు కలగజేస్తాయి. పశువుల మాంసంలో ఉండే అదే రకమైన ఎస్.హోమినిస్ గేదెల మాంసంలో కూడా ఉంటుందా అనేది ఇంకా సందేహంగానే ఉంది. అందువల్ల మనుషులు ఎస్.హోమినిస్‌తో కలుషితమైన సరిగా ఉడికించని గేదె మాంసం తినడం వల్ల వాంతులు, విరేచనాలతో జబ్బు పడుతున్నారా లేదా అనేది ఇంకా పరిశోధనలు జరిపి తెలుసుకోవాలి.

మరింత సమాచారం కోసం సంప్రదించండి


డైరెక్టర్
ఐసిఏఆర్ జాతీయ మాంస పరిశోధన కేంద్రం
చెంగిచెర్ల, పోస్ట్‌బాక్స్ నెం. 19, బోడుప్పల్ పోస్టు, హైదరాబాదు - 500092.
ఫోన్ : 040 - 29801672, ఫ్యాక్స్ : 040 - 29804259
మెయిల్ : nrcmeat_director@yahoo.co.in వెబ్ : www.nrcmeat.org.in





తయారు చేసిన వారు

డా॥ సి. రామక్రిష్ణ
సీనియర్ సైంటిస్ట్
డా॥ ఎల్.ఆర్. ఛాట్లోడ్
సైంటిస్ట్
డా॥ ఎస్. వైద్యనాథన్
ప్రిన్సిపల్ సైంటిస్ట్
డా॥ ఎమ్. ముత్తుకుమార్
సీనియర్ సైంటిస్ట్
పి. లావణ్య
సీనియర్ రీసర్చ్ ఫెల్లో



నిధులు సమకూర్చిన వారు
అపెడా, న్యూఢిల్లీ.